క్లుప్తంగా

నేటి నుంచి విజయదుర్గా మాత ఆలయ వార్షికోత్సవం

ఫిరంగిపురం: స్థానిక విజయదుర్గా మాత ఆలయ 14వ వార్షికోత్సవాన్ని శనివారం నుంచి సోమవారం వరకు త్రయాహ్నిక దీక్షతో నిర్వహించనున్నట్లు చైర్మన్ వి.శివయ్య శుక్రవారం తెలిపారు. 6న ఉదయం వేద పండితులు విఘ్నేశ్వరపూజ, అఖండ స్థాపన, పుణ్యాహావాచనం, రక్షాసూత్రధారణ, నవగ్రహ అష్ట దిక్పాలక సహిత చండీ, దుర్గా ప్రధాన కలశస్థాపన అనంతరం మంగళస్నానం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం అగ్నిప్రతిష్ఠాపన, గణపతి, రుద్రహోమం, మండప ఆవాహిత దేవతా హోమం నిర్వహిస్తారన్నారు. గీతాభజన మండలి అధ్యక్షురాలు టి.ఉషాకుమారి బృందం ఆధ్వర్యంలో లలితా సహస్ర నామ పారాయణ ఉంటుందని చెప్పారు. 7న మండప ఆవాహిత దేవతాపూజలు, చండీహోమం, సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తిని గ్రామంలో ఊరేగిస్తారని పేర్కొన్నారు. 8న అర్చకులు వల్లూరి రాజేంద్రశర్మ దుర్గామాతకు సహస్ర నామ కుంకుమ పూజలు, యాగశాలలో పూర్ణాహుతి నిర్వహిస్తారని చెప్పారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన నిర్వహించనున్నట్లు శివయ్య తెలిపారు.

చిన్నారి అక్షర సేద్యం పుస్తకావిష్కరణ



మంగళగిరి: ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులు తాము మాట్లాడే భాషపై పట్టు సాధించలేని పరిస్థితులలో ఉన్నమాట వాస్తవమని డాన్ బాస్కో స్కూలు రెక్టార్ ఫాదర్ చిన్నప్ప తెలిపారు. పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ థామస్ చిన్నప్ప 9వ వర్ధంతి సందర్భంగా ది ప్రేమ్ నివాస్ అనాథ వికలాంగుల అసోషియేషన్ నిర్వాహకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. చిన్నప్ప విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదల అభ్యున్నతికి ఫాదర్ థామస్ చిన్నప్ప చేసిన సేవల్ని కొనియాడారు. అనంతరం పూర్వ విద్యార్థి డాక్టర్ ఈపూరి శేషగిరి రచించిన చిన్నారి అక్షర సేద్యం పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తకం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్కే ఖయ్యూం బాష, డాక్టర్ చెరుకూరి ఇస్రాయిల్, డాక్టర్ బిరుదు రవిబాబు, కొండూరు రవితేజ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



తాడేపల్లి రూరల్ : ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లి సెంటర్‌లో ఇండియా కూటమి మంగళగిరి అభ్యర్థి జొన్న శివశంకరరావు శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, వడగాల్పులకు గురికాకుండా మంగళగిరి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వేసవి కాలం అంతా ఎక్కువగా నీటిని తాగుతూ శరీరం డీ హైడ్రేషన్ కాకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు రవి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బక్కిరెడ్డి, కాశిరెడ్డి, కోట బుజ్జి, కొత్తపల్లి శ్యామ్ కుమార్, గాజుల సాయి సురేష్, కమ్యూనిస్టు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ బైకులు ఎవరివి..?



గుంటూరు మెడికల్: ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో అనేక సంవత్సరాల నుంచి మూలన పడి ఉన్న పది ద్విచక్ర వాహనాలను కొత్తపేట పోలీసులకు అప్పగించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు చేసిన గుండె జబ్బుల ఓపీని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి అడ్డంగా పది ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసి, ఉండటాన్ని గమనించారు. వాటిని కొత్తపేట పోలీసులకు అప్పగించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.

ఐఐటీ, నీట్‌కు ఆన్‌లైన్ శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు 30 రోజుల పాటు ఐఐటీ, నీట్‌పై ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మెటా మైండ్ అకాడమీ చైర్మన్ ఎ.మనోజ్‌కుమార్ శుక్రవారం ఓప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఐఐటీయన్లు, మెడికోలతో తరగతుల నిర్వహణ, సందేహాల నివృత్తి, ప్రతి రోజూ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. పేర్ల నమోదుకు 90908 98928, 0908 98902 నంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)
- బీసీ మహిళ గెలుపు మంగళగిరికి మలుపు
- జోరుగా కొనసాగుతున్న లావణ్య ప్రచారం
- హారతులతో ఘనస్వాగతం పలుకుతున్న మహిళలు



పట్టణంలోని 19వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), ఎమ్మెల్సీ హనుమంతరావు తదితరులు

మంగళగిరి: సీఎం జగనన్నతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) తెలిపారు. సంక్షేమ పథకాలు మరలా కొనసాగాలంటే సీఎంగా జగనన్నను చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణంలోని 19వ వార్డు కొప్పురావు కాలనీలో శుక్రవారం మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య ప్రచారం జోరుగా కొనసాగింది. మహిళలు హారతులతో పూలమాలలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, స్థానిక నాయకుడు మాచర్ల సుధాకర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి లావణ్య, ఎంపీ అభ్యర్థి కిలారు రోశయ్యలను గెలిపించి జగనన్నను సీఎంగా చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ చేనేతలకు నాడు దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి అనేక అవకాశాలు కల్పించారన్నారు. నేడు ఆయన కుమారుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరలా చేనేత సామాజిక వర్గానికి అవకాశం కల్పించిన నేపథ్యంలో లావణ్యకు అండగా ఉండి గెలిపించుకుంటామని చెబుతుండడం అభినందనీయమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేనేత సామాజిక వర్గానికి రెండు సీట్లు కేటాయించగా టీడీపీ ఒక్కటి కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. చేనేత సామాజిక వర్గానికి చెందిన లావణ్య గెలుపు తథ్యమని ప్రతి ఒక్కరూ స్పష్టం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆర్కే పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా ఏనాడు నియోజకవర్గాన్ని పట్టించుకోని లోకేష్ నేడు ముప్పై కార్లు,నలభై మంది పోలీసులు, డబ్బు సంచులతో వచ్చినా ఓడించి తీరుతామని ప్రజలు ముక్తకంఠంతో చెబుతుండడం లావణ్య విజయం లాంఛనమేనని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే రావాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి జగనన్నను మరలా సీఎంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ మహిళ లావణ్య గెలుపు మంగళగిరి అభివృద్ధికి మలుపు అవుతుందన్నారు. వైఎస్సార్ సీపీ పాలన ఐదు సంవత్సరాలలో జరిగిన పనుల్ని చూసిన ప్రజలు, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే లావణ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎండీ. ఫిరోజ్, పార్టీ నాయకులు ఈపూరి ఆదామ్, గోలి కస్తూరి, సంకె సునీత, మల్లవరపు సుధారాణి, గుంటి రాజ్యలక్ష్మి, మాచర్ల శ్రీనివాసరావు, కాండ్రు రవి, నాగమయ్య, మోరం వెంకటరంగం, ప్రసాద్, దుర్గ పాల్గొన్నారు.

సాగని చంద్రబాబు కుట్రలు..కుతంత్రాలు



సచివాలయంలో పింఛను అందుకుంటున్న వృద్ధురాలు



ఇళ్ల వద్ద రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయూ వాహనాలు

- 95 శాతానికి పైగా పింఛన్ల పంపిణీ
- నేటితో పూర్తి
- శరవేగంగా ఇంటింటికీ రేషన్ బియ్యం పంపిణీ

మంగళగిరి: పేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను నిలువరించి నిందలు మోపి ఎన్నికలలో లబ్ధి పొందాలనే చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలకు అడ్డుకట్ట పండింది. ప్రభుత్వం చిత్తశుద్ధి ముందు అవి పారలేదు. పింఛన్లతో పాటు పలు సంక్షేమ పథకాలను పంపిణీ చేయకుండా అడ్డుకున్నామని సంబరపడిన టీడీపీ నాయకులకు, చంద్రబాబుకు గొంతులో వెలక్కాయ పడింది. తొలుత పింఛన్ల పంపిణీలో వలంటీర్లను అడ్డుకున్న చంద్రబాబు రేషన్ బియ్యం పంపిణీలోనూ వారిని అడ్డుకున్నారు. అయినా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, సీఎం జగన్మోహన్‌రెడ్డి సంకల్పంతో పింఛన్ల పంపిణీని శరవేగంగా పూర్తి చేయడంతో పాటు ఎండీయూ వాహనాలతో ఇళ్ల వద్దనే రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.

పంపిణీలో అధికారులు నిమగ్నం

మంగళగిరి , తాడేపల్లి మున్సిపాల్టీల పరిధిలో పింఛన్ల పంపిణీని 5వ తేదీ సాయంత్రానికే 95 శాతానికిపైగా పూర్తి చేశారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో విలీన గ్రామాలలో మందకొడిగా కొనసాగుతోంది.

6వ తేదీ సాయంత్రానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్న అధికారులు తెలిపారు. మంగళగిరి మున్సిపాల్టీ పరిధిలో 7,750 మందికిరూ రూ. 2,35,04000 పంపిణీ చేయాలి. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు 7301 మందికి రూ 2,20,93,500 అందజేసి 94.01 శాతం లక్ష్యాన్ని సాధించారు. తాడేపల్లి మున్సిపాల్టీలో 5554 మందికి రూ. 1,68,99000 పంపిణీ చేయాలి. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు 5309 మందికి రూ.1,61,04500 పంపిణీ చేసి 95.30 శాతం లక్ష్యాన్ని సాధించారు. ఎండల తీవ్రత వల్ల విలీన గ్రామాల్లో 70 శాతం మాత్రమే పింఛన్లను పంపిణీ చేశామని, ప్రభుత్వం నిర్దేశించిన 6వ తేదీ సాయంత్రానికి పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తామని కార్పొరేషన్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్ తెలిపారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి



ఫిరంగిపురం: అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రత్తిపాడు మండలం కొండ్రుపాడుకు చెందిన మహ్మద్ హుస్సేన్ బుడే(26) ఫిరంగిపురంలోని బంధువుల ఇంటికి గురువారం రాత్రి వచ్చి, డాబా పైనున్న రేకుల గదిలో నిద్రించాడు. తెల్లవారుజామున గదిలో నుంచి కేక వినబడటంతో బంధువులు పైకి వెళ్లి చూడటంతో మహ్మద్ హుస్సేన్ బుడే కిందపడి కొట్టుకుంటున్నాడు. దీంతో వారు 108 సిబ్బందికి సమాచారమందించారు. వారు వచ్చి చూసి హుస్సేన్ మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వీరనారాయణ సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. ప్రమాదవశాత్తు గదిలో విద్యుత్ తీగలు తగిలి మృతి చెంది ఉన్నట్లుగా ఉందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు. గుంటూరు జీజీహెచ్ మార్చురీకి మృతదేహాన్ని తరలించామన్నారు. మృతుడి తండ్రి మహ్మద్ వలి ఫిర్యాదు మేరకు సీఐ వీరేంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతుడు గతంలో ఓ న్యూస్ చానల్ రిపోర్టర్ పని చేశాడు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మంగళగిరి: పట్టణంలోని బైపాస్ రోడ్డు, తెనాలి ఫ్లై ఓవర్, రత్నాలచెరువు, శ్రీ లక్ష్మీనృసింహ స్వామి కాలనీ, కేకే టవర్స్, ఆత్మకూరు, పెద వడ్లపూడి, గుంటూరు చానల్ ఏరియాలలో శనివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని శుక్రవారం డీఈఈ అక్కల సత్యానారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా జరుగుతున్న అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ప్రకటించాలి

- కేంద్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే ఆర్కే విజ్ఞప్తి
- ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి
- విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి



మంగళగిరిలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులరిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య తదితరులు

మంగళగిరి: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, రాజ నీతిజ్ఞుడు అయిన బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) డిమాండ్ చేశారు. పట్టణంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి శుక్రవారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యలతో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి దేశ అత్యున్నత పదవి ఉప ప్రధానిగా సేవలందించిన జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వకపోతే రానున్న రోజుల్లో ఆ బిరుదుకు విలువ ఉండదని తెలిపారు. బిహార్ సీఎంగా చేసిన కర్పూరి ఠాకూర్, బీజేపీ నేత ఎల్కే అద్వానీలకు భారతరత్న అందజేసిన కేంద్ర ప్రభుత్వం జగ్జీవన్‌రామ్‌ను మరచిపోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆయన కృషిని గుర్తించి భారతరత్న బిరుదును ప్రకటించి గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎండీ. ఫిరోజ్, సీనియర్ నాయకులు ఈపూరి ఆదామ్, సంకె సునీత, కలకోటి స్వరూపారాణి, మల్లవరపు సుధారాణి, గుంటి రాజ్యలక్ష్మి, శావలి థామస్ కుమార్, బేతపూడి నరసయ్య, పులివర్తి రాంబాబు, బుల్లా రాజారావు, సాలి ప్రశాంత్, మీనిగ ఆంజనేయులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్‌లో ఆధ్వర్యంలో...

మంగళగిరి: పట్టణంలోని కోర్టు ఆవరణలో గల బార్ అసోసియేషన్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అసోసియేషన్ అధ్యక్షుడు శృంగారపాటి బాలమురళీకృష్ణ , ప్రతినిధులు, న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి జగ్జీవన్ రామ్ అందించిన సేవల్ని కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కుడారి శేఖర్‌బాబు, మాలపాటి సురేంద్రబాబు, తాతా సాంబశివరావు, వింజమూరి భారతీదేవి, స్వరూపారాణి, కె. బాబూ అంబేద్కర్, ఎండీ. షౌకత్ హుస్సేన్ పాల్గొన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో..



తాడికొండలో నివాళులర్పిస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్ తదితరులు

జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా పలు దళిత సంఘాలు ఆయనకు ఘనంగా నివాళులర్పించాయి. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు చందోలు విక్టర్‌పాల్, కలకోటి నాగేశ్వరరావు, అద్దేపల్లి నాగేశ్వరరావు, పాతకోటి భాస్కర్, శ్యామల పాల్గొన్నారు. దళిత సంఘాల ఐక్యవేదిక, ఎస్సీ, ఎస్టీ రైట్స్, యాక్స్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కారుమంచి రామారావు, గరికముక్కు డేవిడ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన సేవల్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కంతేటి సాగర్, రామనాథం పూర్ణచంద్రరావు, కుర్రా పున్నారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘన నివాళి

తాడేపల్లి రూరల్ : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ముగ్గు రోడ్డులో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ పట్టణ కన్వీనర్ ముదిగొండ ప్రకాష్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడేపల్లి వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి పాల్గొన్నారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన సేవల్ని కొనియాడారు.

- ఐటీసీ కంపెనీ దగ్గరున్న చర్మకార భవనం వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మాజీ కౌన్సిలర్ ఎండీ. గోరేబాబు, డోగిపర్తి శ్రీను పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయిబాబా గుడి వద్ద ఉన్న విగ్రహానికి గుంటూరు జిల్లా జేసీఎస్ అధ్యక్షులు ఈదులమూడి డేవిడ్ రాజు, తాడేపల్లి రూరల్ అధ్యక్షులు అమర నాగయ్య, మంగళగిరి నియోజకవర్గ జేసీఎస్ అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మేక వెంకటరామిరెడ్డి, జక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బందాపు రుక్మాంగరెడ్డి, ఉండు కల్యాన్, బాలసాని అనిల్, బత్తుల దాసు, అప్పికట్ల సంపూర్ణ పార్వతి, రొడ్డా ఎలీషా, చిలుకోటి శ్రీనివాస మధు, కురగంటి ఉదయరాజు, జీలగ పెదగాలయ్య, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ రోజా, గుత్తి అశోక్, తాతపూడి శ్యాము, మామిళ్ల బుల్లి, అరుణ పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో....

స్థానిక ఎస్సీ కాలనీలో విగ్రహం వద్ద జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ వడ్డేశ్వరం కన్వీనర్ గొడవర్తి శ్రీనివాసరావు హాజరయ్యారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు వడ్డేశ్వరపు లక్ష్మణరావు, చంద్రరావు, కమలాకరరావు, రవి పాల్గొన్నారు.

దుగ్గిరాలలో...

దుగ్గిరాలలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణలు జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేశ్వరపు రజనీకాంత్, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ సుభాని, మోరంపూడి సర్పంచ్ ఇత్తడి రమేష్, వైఎస్సార్ సీపీ నాయకులు లాం చిన్నారి, జమ్ముల లోకేష్, ఆళ్ల మహేష్, పలుకూరి శామ్యూల్, కొండూరు కిషోర్, భాను ప్రసాద్, అబ్రహాం పాల్గొన్నారు.



జగ్జీవన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలమురళీకృష్ణ



వడ్డేశ్వరంలో పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పార్టీ కన్వీనర్ గొడవర్తి శ్రీనివాసరావు

సీపీఐ ఆధ్వర్యంలో.....

తాడేపల్లి రూరల్ సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య ఆధ్వర్యంలో ముగ్గు రోడ్డులోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బిహార్‌లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన ఆయన 40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నేత మానికొండ డాంగే పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు

తాడికొండ: స్వాతంత్య్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని పలువురు కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకొని తాడికొండలోని ఎస్సీ కాలనీ లైబ్రరీ సెంటర్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి సర్పంచ్ తోకల సరోజినీతో పాటు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ధూళిపాళ్ల నాగేశ్వరరావు, సేవాదళ్ మండల అధ్యక్షుడు బెజ్జం సాయి ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లంపాటి రాఘవరెడ్డి, జిల్లా ఎస్టీ విభాగం నాయకులు తోకల కిరణ్ పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తాడేపల్లి పార్టీ నేతలు



దుగ్గిరాలలో జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న నేతలు

జగనన్నతోనే అన్ని వర్గాల అభ్యున్నతి

ప్రచారంలో ఎమ్మెల్యే సుచరిత తనయుడు మేకతోటి హర్షిత్

తాడికొండ: కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే అది జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే మేకతోటి సుచరిత తనయుడు మేకతోటి హర్షిత్ అన్నారు. తాడికొండ 1–15 వార్డుల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించి ఓట్లను అభ్యర్థించారు. తాడికొండ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన తల్లి మేకతోటి సుచరితతో పాటు ఎంపీగా కిలారి వెంకట రోశయ్యకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా గత ఐదేళ్లలో సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధిని అన్ని వర్గాలకు అందజేశారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, అంబేడ్కర్ ఆశించిన సమ సమాజ స్థాపన కలల్లో కాకుండా చేతల్లో చేసి చూపించిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా పెద్దపీట వేసి, నామినేటెడ్, ఇతర పదవుల్లో సైతం వారిని అందలం ఎక్కించారని తెలిపారు.



తాడికొండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న హర్షిత్

గతంలో కొన్ని వర్గాలకే పరిమితమైన అధికారం నేడు అన్ని వర్గాలకు చేరువ అయిందంటే అది జగనన్న అందించిన సువర్ణ పాలన వల్లే అని వివరించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ చేరువైన సంక్షేమం మళ్లీ ఆటంకాలు లేకుండా కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ధూళిపాళ్ల నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు యు. మురళి, మండల సేవాదళ్ అధ్యక్షుడు బెజ్జం సాయి ప్రసాద్, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా కార్యదర్శి ఉండవల్లి నరసింహారావు, సీనియర్ నాయకులు ఎం. రాఘవరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ, టీడీపీ, జనసేలను ఓడించాలి

మంగళగిరి: రాజధానికి పిడికెడు మట్టి ఇచ్చి ప్రత్యేక హోదాను ఇవ్వకుండా రాష్ట్రాన్ని నాశనం చేసిన బీజేపీతో జతకట్టిన టీడీపీ, జనసేనలను ఓడించాలని సీపీఐ నాయకుడు తిరుపతయ్య ప్రజలను కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. బీజేపీ,టీడీపీ, జనసేనలు రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశాయని ధ్వజమెత్తారు. వారిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రభాకర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, సాంబశివరావు, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ కృషి



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కూర్మనాథ్

తాడేపల్లి రూరల్ : దళితుల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ ఎంతగానో కృషి చేశారని తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ అన్నారు. కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కూర్మనాథ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కులవివక్ష నిర్మూలనకు బాబూ జగ్జీవన్‌రామ్ పోరాడారన్నారు. మాజీ ఉప ప్రధానిగా, స్వాతంత్య్ర సమర యోధునిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో విశేష సేవలందించారని తెలిపారు.